# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
సోమవారం | 07 | ఆగష్టు | 2023 | పేజీలు : 8






# అభివృద్ధికి ప్రాధాన్యత

- వైద్య రంగానికి ప్రాముఖ్యత
- జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్
- నాలుగేళ్లు పూర్తి

**ఖమ్మం, ఆగష్టు 6(మనం బ్యూరో) :** తాను జెడ్పీ ఛైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుండి విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. జెడ్పీ ఛైర్మన్‌గా నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జెడ్పీలోని ఆయన చాంబర్‌లో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో ఖమ్మం ప్రధానాసుపత్రిలో అనేక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కరోనా సమయం నుండి నేటి వరకు అనేక ఆధునిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో సిటి స్కాన్ యంత్రాన్ని ప్రవేశపెట్టినుల తెలిపారు. ఎంపీల నిధుల నుండి నాలుగు అంబులెన్స్ సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. మాతా శిశు సంరక్షణ విభాగంలో ఆక్సిజన్ పైపు లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను నెలకొల్పినట్లు తెలిపారు. దీని ద్వారా 135 పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానాసుపత్రిలో న్యూరోలాజీ, నెఫ్రోలజి, యూరాలజీ, కార్డియాలజీ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మంత్రి పువ్వాడ సహకారంతో 'అమృతం' తల్లి పాల కేంద్రాన్ని నెలకొల్పినట్లు తెలిపారు. మొత్తం 55 కారుణ్య నియామకాలు చేసినట్లు తెలిపారు. 40 మంది సీనియర్ సహాయకులను పర్యవేక్షకులుగా,30 మంది జూనియర్ సహాయకులను సీనియర్ సహాకులుగా,ఆరుగురికి రికార్డు అసిస్టెంట నుండి జూనియర్ సహాయకులుగా16 మందికి ఆఫీస్ సబార్డినేట్ నుండి రికార్డ్ అసిసెంట్లుగా పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా 30 మందికి 60 ల క్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. సిఎంఆర్‌ఎఫ్ కింద ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో 1752 మంది లబ్ధిదారులకు 432.27 లక్షలు మంజూరుచేయించినట్లు తెలిపారు. చింతకాని మండలంలో దళితబంధు పథకం కింద 3462 యూనిట్లకు గాను 3373 యూనిట్లు గ్రౌండింగ్ చేయించినట్లు తెలిపారు. బిసి బంధు కింద మండలానికి 50 మంది చొప్పున 300 మందికి లక్ష రూపాయల చొప్పున విడుదల చేయించినట్లు తెలిపారు. మధిర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించినట్లు తెలిపారు. 35 కోట్ల అంచనాతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. టియుఎఫ్‌ఐడిసి గ్రాంట్‌తో అంబారుపేట ట్యాంక్‌బండ్ 3.5 కోట్లతో పూర్తి చేయించినట్లు తెలిపారు. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను 4.50 కోట్లతో పూర్తి చేసినట్లు తెలిపారు. కోటి రూపాయలతో వైకుంఠదామం నిర్మాణం జరిగినట్లు తెలిపారు. ఎస్‌డిఎఫ్ కింద 21పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ ద్వారా మధిర నియోజకవర్గంలో 13 బిటి రెన్యువల్స్ అభివృద్ధి పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. సిబిఎఫ్ గ్రాంట్ ద్వారా మధిర నియోజకవర్గంలో మూడు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంఆర్‌ఆర్ గ్రాంట్ ద్వారా మధిర నియోజకవర్గంలో 586 లక్షలతో ఆరు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.



ఇటీవల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జన గర్జన సభలో ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ముద్దాడుతున్న ప్రజా యుద్ధ నౌక గద్దర్ (ఫైల్ ఫోటో)

## గద్దర్ మృతితో విషాదచాయలు

**జిల్లాతో విడదీయరాని సంబంధం**

8 లో

# ప్రపంచంలో భారత ఖ్యాతి పెరిగింది

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ –భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ
- పనులకు వర్చువల్ ద్వారా మోడీ శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 6 (మనంప్రతినిధి)** ప్రపంచంలో భారత ఖ్యాతి పెరిగిందని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రజలతో మమేకమవుతూ పేర్కొన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రోడ్(కొత్తగూడెం ) రైల్వే స్టేషన్ లో 24.40 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు ప్రధానిమోడి వర్చువల్ పద్దతిలో శంకుస్థాపన చేశారు. దేశవ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉండే 508 రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగిస్తూ, మూడు దశాబ్దాల అనంతరం పెద్ద నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం వల్ల, ప్రపంచ వేదికపై భారత ఖ్యాతి ఇనుమడించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా, ప్రపంచ స్థాయి ఆధునిక సౌకర్యాలను ఈ స్టేషన్లలో కల్పిస్తామని ప్రధాని మోడి చెప్పారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలకు డిజైన్లలో పెద్దపీట వేయనున్నట్లు వివరించారు. దక్షిణ మధ్య రైల్వే విభాగంలో తెలంగాణలో తొలిదశలో అభివృద్ధి చేసే స్టేషన్ల వివరాలు తెలంగాణలో హైదరాబాద్, జనగామ, ఆదిలాబాద్, మల్కాజిగిరి, భద్రాచలం రోడ్, హఫీజ్పేట, హైటెక్సిటీ, ఉప్పుగూడ, కామారెడ్డి, కరీంనగర్, కాజీపేట, ఖమ్మం, మధిర, మహబూబ్నగర్, మహబూబాబాద్, మలక్పేట, నిజామాబాద్, రామగుండం, తాండూరు, యాదాద్రి (రాయగిరి), జహీరాబాద్ స్టేషన్ లను ఆధునీకరిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. భద్రాచలం సమీపంలో ఉన్న భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్, శ్రీరాముని నివాసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ముఖ్యమైన స్టేషన్ మరియు రైలు వినియోగదారుల యొక్క నానాటికీ పెరుగుతున్న డిమాండ్ల అవసరాలను తీర్చడానికి ఎబిబిఎస్ కింద తీసుకోబడిందని ప్రధాని తెలిపారు . సంవత్సరాలుగా , స్టేషన్ ప్రయాణికుల రద్దీలో గణనీయమైన పెరుగుదలను చూసింది మరియు ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 5500 మంది వినియోగదారులతో సుమారు 10 రైళ్లను నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణలోని కొత్తగూడెం జిల్లాలో ఒక ముఖ్యమైన భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్గా అభివృద్ధి చెంది, యాత్రికుల ప్రజలతో పాటు ఈ ప్రాంతంలో మరియు చుట్టుపక్కల ఉన్న ప్రయాణికుల అవసరాలను తీర్చడంతోపాటు, స్టేషన్ను 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద అభివృద్ధి చేయడానికి దాదాపు రూ. . 24.4 కోట్లు ఎబిబిఎస్ లో భాగంగా, ఆధునిక ముఖభాగాన్ని అభివృద్ధి చేయడం, చలామణీ చేసే ప్రాంతాన్ని మెరుగుపరచడం, ఉచిత ట్రాఫిక్ సౌకర్యాలు, వెయిటింగ్ హాల్లో మెరుగుదలలు 2లో..



## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

## ఖమ్మం, మధిర రైల్వే స్టేషన్‌కు నిధులు మంజూరు : బిజెపి

**ఖమ్మం, ఆగష్టు 6(మనం బ్యూరో) :** అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 508 రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు 25 వేల కోట్లు రూపాయల నిధులను మంజూరు చేసిన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి ఆద్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను వర్చువల్ గా ప్రారంభించిన మోడీ ఖమ్మం రైల్వే స్టేషన్ కు 25 కోట్ల నలభై లక్షలు, మధిర రైల్వే స్టేషన్ కు 25 కోట్ల 40 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , నాయకులు దేవకి వాస్తదేవరావు , ఉప్పల శారద , పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు .

# దమ్మపేట వేద పండితులు విజయ మారుతి శర్మకు ఆగమ సిద్ధాంతి కేసరి బిరుదు ప్రదానం



**దమ్మపేట, ఆగష్టు 6(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామానికి చెందిన వేద పండితులు శ్రీశ్రీశ్రీ విజయ మారుతి శర్మకు ఏలూరు పట్టణంలో జరిగిన అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గురు పురస్కారాల కార్యక్రమాల్లో అగమ సిద్ధాంతి కేసరి బిరుదు ప్రదానం చేశారు. మహా మహా వేద పండితుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ఈ బిరుదును అందుకోవటం చాలా అద్భుతమని పలువురు ప్రశంసిస్తున్నారు. గతంలో అనేక బిరుదులు అందుకున్నప్పటికీ ఈ బిరుదు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు గోవిందా కులకర్ణి, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ కామవరపు విజయ మారుతి శర్మ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి రంగంలో విశేష కృషి జరిపినందున భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనేక సేవలు అందించి నందుకు గాను ఈ బిరుదు ప్రదానం చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఈ బిరుదును అందుకున్న శ్రీ విజయ మారుతి శర్మ






మాట్లాడుతూ మహా మహా పండితుల మధ్య శ్రీ జ్వాలాపురపు శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారులు, ఆంధ్రప్రదేశ్ ప్రముఖ పండితులచే ఈ బిరుదుని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే మా తండ్రిగారైన పురుషోత్తమ శాస్త్రి ఆశీస్సులతో , మా తల్లి గారైన లలిత గారి క్రమశిక్షణలో పెరగటంతో తానీ స్థాయికి ఎదిగానని వారికి జీవితాంతం రుణపడి ఉంటాను విజయ మారుతి శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బిరుదును ప్రధానం చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### కష్ట,సుఖాలలో పాల్పంచుకుంటూ

# సమాజ మార్పుకి కృషి చేయడమే నిజమైన స్నేహం

### -స్నేహం చేయడంలో భగత్ సింగ్ సహచరులు అందరికి ఆదర్శం.
### -డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ వెల్లడి

**రఘునాదపాలెం, ఆగష్టు 6(మనం న్యూస్) :** కష్ట,సుఖాలలో పాల్పంచుకుంటు,సమాజ మార్పుకి కృషి చేయడమే నిజమైన స్నేహం అన్ని అలా స్నేహం చేయడంలో స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ సహచరులు అందరికి ఆదర్శమని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ తెలిపారు.స్నేహితుల దినోత్సవం సందర్భంగా డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ అధ్వర్యంలో స్థానిక చిమ్మపుడి గ్రామంలో ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని ఘనంగా స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితులందరికి స్నేహితుల దినోత్సవం శభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. స్వతంత్రం కోసం పోరాడి తుదిశ్వాస వరకు నవ్వుతూ ఉరికంభాని ఎక్కిన నిజమైన స్నేహితులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అన్ని,స్నేహితులందరూ నేటి యువత అందరు వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన



పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ నాయకులు జోనెబోయిన. నవీన్, దొంతు. గణేష్, కుదురుపాక. సాయి, షేక్. నాగుల్ మీరా, పోతురాజు. వేణు, దశరద. వినోద్, పెండ్యాల. శ్రీకాంత్, ముద్రబోయిన.సంద్యారావు, మర్రి.సాయి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు మాతృమూర్తికి తుమ్మల నివాళి

**నేలకొండపల్లి, ఆగష్టు 6(మనం న్యూస్) :** మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మేళ్లచెరువు నాగేశ్వరరావు మాతృమూర్తి సుశీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మండల కేంద్రంలోని వాసవి భవన్లో జరిగిన ఆమె దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మండలంలో ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తుమ్మల వచ్చిన విషయం తెలుసుకున్న గత 42 రోజులుగా దీక్షలు చేస్తున్న పాఠశాల స్లీపర్లు తాము ఎదుర్కొంటున్న



సమస్యలపై తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెన్నుపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, వేగినాటీ లక్ష్మీనర్సయ్య్య, కొమ్మూరి నరేష్, వెంకన్న, మస్తాన్, నాగేశ్వరరావు, కొన్నేరు కిషోర్, మంకెన వెంకటేశ్వరరావు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్తదానం తలసేమియా చిన్నారులకు ప్రాణదానం

### --- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్

**ఖమ్మం, ఆగస్టు 6(మనం న్యూస్) :** సంకల్ప సేవ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతమైందని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి తలసేమియా సోకిన చిన్నారుల ప్రాణాలను కాపాడాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ కోరారు.ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్లో ఆదివారం తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో బుడిగం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానమన్నారు. రక్తదాన శిబిరంలో 50 మంది రక్తం దానంచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య, డాక్టర్ ఆదిశంకర్రావు, డాక్టర్ శోభారాణి లు మాట్లాడుతూ.. లక్ష మందిలో ఒకరికి వచ్చే భయంకరమైన వ్యాధులలో తలసేమియా వ్యాధి ఒకటని ఆ వ్యాధి లక్షణాలను అనుసరించి చికిత్స చేయాల్సి ఉంటుందన్నారు. శరీరంలో ఎర్రరక్తకణాల సంఖ్యను పెంచడానికి 15 నుంచి 20 రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కిస్తారని, ఎముకల మూలుగలో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు అన్నారు. దీన్ని వైద్య పరిభాషలో బోన్మ్యారో ట్రాన్స్ప్లాంటేషన్ అంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు తలసేమియా చిన్నారులకు ప్రాణదానం చేసిన వారవుతారని రక్తదానంపై అవగాహన కల్పించారు.

**ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు**

తెలంగాణ సిద్ధాంత కర్త 'ప్రొఫెసర్ జయశంకర్ సార్' జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు.

**ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం**

ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా .. పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాడ్జ్ కట్టుకొని స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అని పాడుకున్నారు.ఈ కార్యక్రమంలో52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఇందిరా, రాజేశ్వరపురం సర్పంచ్ దండ పుల్లయ్యలతో పాటు సభ్యులైన వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, రామనాథం, నర్సింహారావు, శంకర్, అంబాల వెంకటేశ్వర్లు, సత్యం, దామోదర్ రెడ్డి, వనజ, నేహా, మంగ, మాధవి, రమ, ఖమ్మం ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, సీనియర్ జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి, వెంకట కృష్ణారావు, పేపర్ భద్రయ్య, జ్యోతిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో భారత ఖ్యాతి పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలను అందించడం వంటి అంశాలతో దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ తయారు చేయబడింది. పూర్తయిన తర్వాత , ఎబిబిఎస్ కింద అమలులో ఉన్న అప్గ్రేడేషన్ ప్లాన్ల సౌజన్యంతో క్లాస్ మరియు కంఫర్ట్లో కొత్త గరిష్ఠ స్థాయిని అనుభవించడానికి స్టేషన్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా 365 రోజులు పని చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ అభినందనీయుడని ఆయన తెలిపారు. భారతీయ రైల్వే చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో రైల్వే స్టేషన్లు బిజెపి ప్రభుత్వంలో వేల కోట్ల రూపాయలతో ఆధునికరించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఎప్పుడో తాతలు నాడు కట్టిన భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ నేడు ప్రధాని చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ఆధునికరించబడుతుందని ఈ రైల్వేస్టేషన్లో అధికారులు శ్రద్ధ వహించి ప్రయాణికులకు అనుగుణంగా స్టేషన్ సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నో బంధాల్ని వీడిపోతున్నా....:తహశీల్దార్ డి.పుల్లయ్య



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6 (మనం న్యూస్) :** విధి నిర్వహణలో భాగంగా తిరుమలాయపాలెం తహశీల్దార్‌గా ఒక్కడినే వచ్చానని, వెళ్లేటప్పుడు ఎన్నో బంధాలను వీడి వెళ్ళవలసి వచ్చిందని తహసిల్దార్ డి.పుల్లయ్య అన్నారు. సుమారు రెండు సంవత్సరాలు పాటు తిరుమలాయపాలెం తహసిల్దార్ గా ప్రజలకు ఎంతో ఉత్తమ సేవలు అందించి బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి వెళ్తున్న సందర్భంగా తహసిల్దార్ ను సిబ్బంది ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనకి తోటి ఉద్యోగులు సిబ్బంది ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో విధి నిర్వహణలో ఎవరికి ఇబ్బంది కలగకుండా పనిచేసిన సంతృప్తి మరి ఎక్కడ కనిపించలేదని ఇక్కడ ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎంతో చైతన్యవంతులని అన్నారు. ఉద్యోగులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రజలు సహకరించారని దానివల్ల ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేశానని అన్నారు. పని ఒత్తిడిలో భాగంగా తోటి ఉద్యోగులకు ఏమైనా కష్టం కలిగిస్తే మన్నించాలన్నారు. వ్యక్తిగతంగా ఎవరిపై కోపం లేదని, విధి నిర్వహణలో భాగంగానే గురుతర బాధ్యతలలో భాగంగా కోప్పడి ఉంటానని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ జడ్పిటిసి బెల్లం శ్రీను సొసైటీ వైస్ ఛైర్మన్ చామకూరి రాజు స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు సర్పంచి గడ్డి కొప్పుల రాజు నల్లబెల్లి లింగన్న డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ లహరి వీరయ్య యూనిట్ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు యూనిట్ ఆఫ్ మాల జిల్లా నాయకులు చిలక బత్తిని కనకయ్య లక్ష్మణరావు జమ్మి జయపాల్ వీఆర్ఏల జిల్లా అధ్యక్షుడు అజీజ్ మండల అధ్యక్షుడు మెంటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు గడ్డపై నీలి జెండా ఎగరడం ఖాయం

## బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాలకు న్యాయం

## బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరావు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. తిరుమలయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడున్న తెలంగాణలో పాలించిన వారు అగ్రకులాలకు చెందిన వారే అని అయన అన్నారు అగ్రకులాల వారు ఉన్నంతకాలం అణగారిన వర్గాలకు న్యాయం జరగదని బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాలకు న్యాయం చేకూరుతుందని వారి జీవితాల్లో అప్పుడే వెలుగు చేరుకుంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టేందుకు ప్రజలను మభ్యపెడుతున్నాడని నెరవేరని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు సమయం దగ్గర పడుతున్న సమయంలో ప్రజల్ని మోసం చేసేందుకు బీసీ బంధువు అని రైతు రుణమాఫీ లో కూడా విడతలవారీగా అమలు చేస్తానని చెప్పి తీరా ఎన్నికల సమయం వచ్చేవారికి చేతులెత్తేస్తాడని అన్నారు .ఇవ్వలేదని పాలేరులో నీలి జెండా ఎగరబోతుందని నియోజకవర్గంలో బిఎస్పి పట్టు బిగిస్తుందని ఎవరిని పొత్తులతో ఏకమైన ఒంటరిగా పోటీ చేసి పాలేరు గడ్డపై ఎలిజెంట్ ఎగరేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను పర్యవేక్షించాలి

## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



**ఖమ్మం, ఆగస్టు 6(మనం బ్యూరో) :** సంక్షేమ వసతి గృహాలను అధికారులు తరచూ పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ వైరా లోని ఎస్సి సంక్షేమ బాలుర హాస్టల్, తల్లాడ లోని బిసి సంక్షేమ బాలుర హాస్టల్, కొణిజర్ల లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా విద్యాలయాల ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, భోజనం, పారిశుద్ధ్యం, పచ్చదనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టడీ అవర్స్ పెంచాలని, ప్రతి విద్యార్థి పై దృష్టి పెట్టాలని, చదువులో వెనుకబడ్డ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. హాస్టల్లో కిచెన్, డార్మిటరీ, స్టోర్ రూమ్, టాయిలెట్ల వద్ద గల వసతులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె ఇత్యాది సరుకుల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందుతుందా లేదా, డైనింగ్, బెడ్స్ వంటి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు ఉన్న సంబంధిత వార్డెన్ లపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను పలకరించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా, అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యను ఆయుధంగా మలచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖపడ వచ్చని, కుటుంబ తలరాతను మార్చే శక్తి విద్యకే ఉందని ఆయన అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# జయశంకర్ జయంతి వేడుకలు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6 (మనం న్యూస్) :** మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతిని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ జయశంకర్ విద్యావేత్త, తెలంగాణ సిద్ధాంతకర్త,పోరాటయోధుడు తెలంగాణ ముద్దు బిడ్డనాన్-ముల్కి గో బ్యాక్, ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ అన్నారు. పోరాట స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా నెరవేరుస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు గుగ్గిల్ల అంబేద్కర్, నంద నాయక్, వేంకటేశ్వర్లు, సర్పంచ్ లు కొండ బాల వెంకటేశ్వర్లు వంచర్ల సత్యనారాయణ రెడ్డి, అలస్యం నాగేశ్వరరావు, వీరన్న, సిరి గద్దె ఉపేందర్ ధరావత్ నంద నాయక్ గిరిజన నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, బోడ జగదీష్ నాయక్ మండల పరిషత్ సిబ్బందులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ చుంచు శ్రీనివాస్‌కి ఎంపిపి సన్మానం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం నూతన ఎంపీడీవోగా నియమితులైన చుంచు శ్రీనివాస్‌ని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఘనంగా సన్మానించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ గతంలో పని చేసిన బాణోత్ జయరాం నాయక్ విజయవంతంగా తన విధులను నిర్వహించి మండలంలోని అన్నీ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసారనీ వారి సేవలను కొనియాడుతూ నూతనంగా నియమించబడిన మండల ఎంపీడీవో చుంచు శ్రీనివాస్‌కి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్, ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుగ్గిలా అంబేద్కర్, వేంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్లు అలస్యం నాగేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, కొండ బాల వెంకటేశ్వర్లు ఎంపిటిసి ధరావత్ విజయ నంద నాయక్, గిరిజన నాయకులు గుగులోత్ సురేష్, బోడ జగదీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ మృతి ఉద్యమకారులకు తీరనిలోటు

## తెలంగాణ జేఏసీ జిల్లా సహాయ కార్యదర్శి ఏలూరు ఆనందరావు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6 (మనం న్యూస్) :** తన స్వరంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలు ఊగించిన ప్రజా గాయకుడు గద్దర్ ఆకస్మిక మృతి తెలుగు రాష్ట్రాల ఉద్యమకారులను ఎంతో కలచివేసిందని తెలంగాణ జేఏసీ జిల్లా సహాయ కార్యదర్శి ఏలూరు ఆనందరావు అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# జన హృదయాల్లో ప్రొఫెసర్ జయశంకర్

## జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్

**ఖమ్మం, ఆగస్టు 6(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడిగా ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జెడ్పి ఛైర్మన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ప్రొఫెసర్ జయశంకర్ పోరాడారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచన విధానంలోనే తెలంగాణ పథకాలు ఉన్నాయన్నారు. ఆయన ఆశించినట్లుగానే తెలంగాణ లో పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఒ వి.వి. అప్పారావు, డిప్యూటీ సిఇఒ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



Follow : @Manamnews | సోమవారం | ఖమ్మం | 07 08 2023 | www.manamnews.com | epaper.manamnews.com


# సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా 'స్నేహితుల దినోత్సవం

**మధిర, ఆగస్ట్6(మనం న్యూస్):**మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 6 వ తేదీ రోజున స్నేహితుల దినోత్సవ శుభ సందర్భంగా స్థానిక వినాయకుని ఆలయం ఆవరణ నందు మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు ఆధ్వర్యంలో ఒకరినొకరు 'స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు' తెలుపుతూ 'స్నేహబంధం తోరణాలు' (బ్యాండేజ్) స్వీకరించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్నేహం అంటే నమ్మకం, ఔదార్యం, ధైర్యం, ఆత్మ సంతృప్తి, ఆప్యాయత, భగవంతుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు మనకు మంచి చెడులు తేడా ఏదో తెలియజేసేవాడు మిత్రుడు నిత్యం మనతో ఉంటూ మన మంచి చెడులలో పాలుపంచుకునే వాడు, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, స్నేహితుల పాత్ర చాలా గొప్పదని, కుటుంబ సభ్యులతో పంచుకోలేని ఒత్తిడితో కూడిన విషయాలు స్నేహితుల దగ్గర ఉపశమనం దొరుకుతుందని తాను ఓడిపోయిన తన స్నేహితుడు గెలవాలని కోరుకునే స్వచ్ఛమైన బంధం స్నేహం, కుల మత ధనిక పేద భేదం లేనిది బంధుత్వం కన్నా గొప్పది స్నేహం. కరిగిపోతే తెలుస్తుంది కొవ్వొత్తి విలువ స్నేహబంధం ఎప్పటికీ పవిత్రమైనది అని వారు తెలియజేస్తూ శుభాకాంక్షలు అను తెలియజేశారు. ఈ స్నేహితుల కలయికలో మిత్రులు పల్లపోతు ప్రసాదరావు, ముప్వా రామకృష్ణ, కోమటిడి శ్రీనివాస రావు, కర్లపాటి వాసు, వంగవీటి రాజశేఖర్, దాచేపల్లి ముత్యాలు, చారుగుండ్ల కేశవరావు, ఎస్ కే సైదా, ఎస్కే ఖాదర్ (రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయ్), తేళ్ల స్వామి, యర్రా లక్ష్మణ్, కోమటి సుధాకర్, దొడ్డా వెంకటనారాయణ, కోనా సుబ్బారావు, వేముల నవీన్, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.



# విధులకు ఆటంక పరిచిన వారిపై కేసు

**కారేపల్లి రూరల్, ఆగస్టు5 (మనం న్యూస్):** విధులకు ఆటంకపరిచి దాడి చేశారని ఫిర్యాదుతో ఆదివారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఏడుగురిపై కేసు నమోదు అయినట్లు కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు తెలిపారు. దీనికి సంబంధించి పోలీసులు తరపున వివరాలు ప్రకారం కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలోని తాళ్ల గూడెం సెక్షన్ అధికారి దేవర రమేష్ తన సిబ్బంది బీట్ అధికారి రమేష్, వీరబాబు, రాధాకృష్ణ, భార్గవ్ లతో కలిసి శనివారం రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో తాళ్లగూడెం సెక్షన్ పరిధిలోని పాటిమీదగుంపు గ్రామంలో అటవీ భూములలో బోర్లు వేస్తున్న సమాచారం రావడంతో పాటిమీద గుంపు మీద గ్రామం బయలుదేరారు. ఈ క్రమంలో మాణిక్యారం గ్రామ శివారులో చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, మాణిక్యరం సర్పంచ్ భూక్యా రంగారావు, శ్రీను, అజ్మీరా బిక్కులాల్, అజ్మీరా రమేష్ లు తమ జీపును అడ్డగించి ఇష్టానికి దుర్భాషలాడుతూ దాడి చేశారన్నారు. ఈ దాడిలో సెక్షన్ అధికారి దేవర రమేష్ చేతికి గాయమై రక్తం కారగా, వీరబాబు చేతికి గాయం కావడంతో చేతికి వాపు వచ్చినట్లు పేర్కొన్నారు. అటవీ అధికారుల విధులకు ఆటంకపరచి, దాడి చేసినందుకుగాను మొత్తం ఏడుగురు పైన కేసు నమోదు అయినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఓల్ క్లాత్ బ్యాంకుతో ఉపయోగాలు

**మధిర, ఆగస్ట్ 6 (మనం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ సామజిక సేవా కార్యకర్త ఆరోగ్య పరివేక్షకుడు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం నుండి టౌన్ లో ఉన్న కొంతమంది నిరుపేద మహిళలు తమకు కావలిసిన, పిల్లల రెడీ మెడ్ దుస్తులు, లేడీస్ కావలసిన దుస్తులు వారికీ నచ్చినవి సెలెక్ట్ చేసుకొని తీసుకు వెళ్లారు. ఎవరైనా మీ వద్ద ఉన్న బిగుతు అయిన బట్టలు మా బ్యాంక్ కు దానమివ్వాలని లంక కొండయ్య కోరారు. కడుపేదలు మన బ్యాంక్ నుండి నచ్చినవి తీసుకో వచ్చునని వివరించారు.



# ఫారెస్ట్ అధికారులపై దాడి సమర్థనీయం కాదు

## – ప్రభుత్వ తీరుతోనే ఇలాంటి ఘటనలు

**కారేపల్లి రూరల్, ఆగస్టు5 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ తీరుతోనే పోడు ప్రాంతంలో ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పోడులో బోర్లు నిర్మాణం చేసుకోవచ్చని, విద్యుత్ కనెక్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో పోడుదారులపై నిర్బంధాలు కొనసాగుతునే ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలు పోడవు సాగుదారులకు రూపొందించాలని అప్పుడే ఇలాంటి దాడులకు చరమగీతం పలికే అవకాశం ఉంటుందన్నారు. ఫారెస్టు అధికారులపై దాడులు సరైన చర్యలు కాదని దానిని ఖండిస్తున్నట్లు తెలిపారు.

# అమృత్ భరత్ పథకంలో మధిర రైల్వే స్టేషన్ ఎంపిక

## ప్రధాని నరేంద్రమోడీ కృతజ్ఞతలు
## కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**మధిర, ఆగస్ట్6 (మనం న్యూస్)**:దేశవ్యాప్తంగా 508 అమృత భారత రైల్వే స్టేషన్ల నిర్మాణానికి ఎంపిక చేయగా అందులో మధిర స్టేషన్ ఉండడం సంతోషంగా ఉందంటూ ప్రధాని మోడీకి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. అమృత భారత రైల్వే స్టేషన్ల నిర్మాణ పనులకు వర్చువల్ పద్ధతి ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభోత్సవం చేశారు. మధిరలో జరిగిన వేడుకల్లో రైల్వే అధికారుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో అమృత్సవాలు జరుగుతున్న శుభ సందర్భంలో భారతీయ రైల్వే చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.తెలంగాణకు తొలి వాకిలిగా ఉన్న మధిర రైల్వే స్టేషన్ కు చారిత్రక నేపద్యం ఉన్నదని, స్వతంత్ర సంగ్రామ సమయంలో మధిర ప్రాంతం నుండి నేతృత్వం వహించిన సర్దార్ జమలాపురం కేశవరావు , మిరియాల నారాయణ గుప్తా వంటి అనేకమంది త్యాగధనులు నడయాడిన ప్రాంతం మధిర రైల్వే స్టేషన్ అని అన్నారు. ఇటువంటి చారిత్రక నేపథ్యం ఉన్న రైల్వే స్టేషన్ కు అమృత పథకం కింద ఎంపిక కాబడి నిధులు విడుదల కావడం హర్షనీయమని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ నిధులతో ప్రయాణికులకు మరింత సదుపాయాలు పెరుగుతాయని అధునాతనమైన విశాలమైన వెయిటింగ్ హాల్స్ విఐపి లాంజ్ ప్లాట్ఫారం అభివృద్ధి పార్కు అభివృద్ధి వంటి కార్యక్రమాలు మధిర రైల్వే స్టేషన్ రూపు రేఖలను మార్చబోతున్నాయని శ్రీధర్ రెడ్డి అన్నారు. మధిర వాసులకు అత్యవసరమైన రైల్వే అండర్ బ్రిడ్జి కోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గుండా చంద్రశేఖర్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతక్కి నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కొనా నరసింహారావు, యోగేశ్వరరావు, మర్శకట్ల స్వర్ణకర్, దళిత మోర్చా జిల్లా నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు, కనపర్తి ప్రకాష్ ,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చంద్రమౌళి, బిత్తిని నాగభూషణం, మండల పట్టణ నాయకులు పగడాల నాగేంద్రబాబు, పెరుమాళ్ళపల్లి మోహనరావు, గరిడేపల్లి వేణు, కుక్కల రాము, జైపాల్, శ్రీకాంత్, వెంకటాచారి, పిచ్చయ్య, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చి-అండగా నిలిచి

## – జిపి కార్మికులకు మధ్యాహ్న భోజనం
## – ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకురాలు విజయభాయి



**ఏన్కూరు, ఆగస్టు 6(మనం న్యూస్):** గత 32 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్త సమ్మె చేస్తున్న 60 మంది గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చి, అండగా నిలిచారు కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయభాయి. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా విజయభాయి మాట్లాడుతూ.. కరోనా విపత్తు సమయంలో పారిశుద్ధ్య కార్మికులపై పూల వర్షం కురిపించి గత 32 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులను సీఎం కేసీఆర్ ఎందుకు పట్టించుకోవట్లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అటకెక్కిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రూ.19 వేల కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆమె కోరారు. కార్మికుల సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల నాయకులు నల్లమల శివకుమార్, స్వర్ణ ప్రహ్లాద రావు, ముక్తి వెంకటేశ్వర్లు, గిద్దగిరి సత్య నారాయణ, మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, కుశన్ని రోశయ్య, బాలు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏర్పుల రాములు, అద్దంకి తిరుమలరావు, నెల్లూరి బిక్షమయ్య, గోపయ్య, కొరకొప్పుల కమలమ్మ, షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ ఆశలయాలకు అనుగుణంగా పాలన



**కారేపల్లి, ఆగస్టు5 (మనం న్యూస్);**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ పాలన సాగుతుందని వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎందుకు కావాలో తన మాటల ద్వారా తెలంగాణ ప్రజానీకానికి చెప్పిన ప్రొఫెసర్ జయశంకర్ కలలుకున్న తెలంగాణ నేడు సహకారం అయిందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం దూసుకుపోతుందని అనతి కాలంలోనే కెసిఆర్ పాలన దక్షతతోనే ఇది సాధ్యమైంది అన్నారు. మండల టిఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, సర్పంచ్ మాలోత్ కిషోర్ కార్యాలయ సిబ్బంది అయ్యప్ప రెడ్డి, నాగార్జున, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వర్కర్లకు సక్రమంగా వేతనాలివ్వాలి

## అసెంబ్లీలో ప్రస్తావించిన సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఆగస్టు 1 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం అసెంబ్లీలో పలు అంశాలపై ప్రస్తావించారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా గత 20, 25 ఏళ్లుగా పనిచేస్తున్న టెంపరరీ వర్కర్లకు సక్రమంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ ల్యాబ్ లో కూడా పనిచేస్తున్న వారి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. వివిధ శాఖలలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 334 మంది కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. అలాగే ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లలో కొంతమందికి సెర్ప్ లో ఉద్యోగాలు ఇచ్చి మిగతా వారిని ఆపారని తెలిపారు. అన్ని వర్గాల సమస్యలను పరిష్కరిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం అన్ని శాఖల ఉద్యోగులను ముఖ్యమంత్రి కేసీఆర్ క్రమబద్ధకరిస్తున్నారు. అలాగే వివిధ శాఖలలో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిపై కూడా దృష్టి సారించి వారిని క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే సండ్ర కు గోపాలమిత్రల కృతజ్ఞతలు

## గోపాలమిత్ర సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు ఖమ్మంపాటి అప్పారావు



**కల్లూరు, ఆగస్టు 06 ( మనం న్యూస్):** అసెంబ్లీ సమావేశాల్లో గోపాలమిత్ర సమస్యలపై మాట్లాడిన సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్యకు తెలంగాణ గోపాలమిత్ర సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు ఖమ్మంపాటి అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు. గోపాల మిత్రల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలుసుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1500 మంది గోపాల మిత్రులు పనిచేస్తున్నారని, గతంలో గౌరవ వేతనంగా 3500 మాత్రమే ఇచ్చేవాళ్ళని, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడ్డామని తామంతా సండ్ర ముందు గోడు వెళ్లబోసుకోగా స్పందించిన ఆయన గత అసెంబ్లీలో మాట్లాడారని తెలిపారు. దీంతో తమ వేతనం 8500 రూపాయలకు పెరిగే విధంగా కృషి చేశారన్నారు. రైతు ఇంటిముంగిటే కృత్రిమ గర్భధారణ చేస్తూ రైతులకు చేదోడు వాదోడుగా అన్నివేళలా అందుబాటులో ఉంటూ పాల దిగుబడి ఎక్కువగా అందించడంలోనూ గోపాలమిత్రలు ఎంతగానో తోడ్పడుతున్నారని అన్నారు. పశువు సంపద పెంచుటలోని రైతులకు అవగాహన సదస్సులు, నత్తల నివారణ గాలికుంటు వ్యాధి, గురక వ్యాధి టీకాలు గ్రామ గ్రామాల తిరుగుతూ ఒక పాడి పశువు ఉండటం వలన రైతుకు ఎకరం భూమితో సమానం అంటూ చెబుతూ రైతులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పశువర్ధక శాఖలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులకు సీనియర్ గోపాల్ మిత్రులను నియమించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోని గోపాలమిత్ర సంఘ జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఎన్ కోటేశ్వరరావు, విజయ్ కుమార్, కృష్ణ ప్రసాద్ ,పి వెంకటేశ్వర్లు, ఏ ,శివకృష్ణ, డి, రవికుమార్, నాగిరెడ్డి, రమేష్ భాస్కర్ ,హనుమంత్ ,మాధవి గోపాలమిత్రులు పాల్గొన్నారు

# 10 వేలు ఆర్థిక సహాయం అందించిన పేరెంట్స్ కమిటీ



**కల్లూరు, ఆగస్టు 06 (మనం న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువుతో పోరాడి మృతి చెందిన మండలంలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ల శ్రీను కుటుంబానికి కల్లూరు గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిగతులను, కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కొలికపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదానికి గురై కుటుంబ సభ్యులను శోకసంద్రములో ముంచి, అర్ధాంతరంగా చనిపోయిన తాళ్ల శ్రీను కుటుంబాన్ని పరామర్శించామని తెలిపారు. శ్రీనుకు భార్య జమలమ్మ, ఇద్దరు కూతుర్లు నందిని,హర్షిణి ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలే కావడంతో వారికి తగు జాగ్రత్తలు సూచించి భవిష్యత్తులో తల్లికి అండగా ఉండాలని సూచించారు. తండ్రి లేని లోటును, ఆర్థిక సమస్యలను పూర్తిస్థాయిలో న్యాయం చేయలేనప్పటికీ తమవంతు సహాయం అందించేందుకు పేరెంట్స్ కమిటీ ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. తండ్రి లేదని మనోవేదన చెందకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ కార్యదర్శి జంగం జయరాజు, ఉపాధ్యక్షుడు సంగెపు రామకృష్ణ,సహయ కార్యదర్శి మార్సకట్ల కిషోర్, కోశాధికారి పరిగెడుపు బాబురావు, కమిటీ సభ్యులు నల్లగట్ల గురవయ్య, కంచెపోగు నరసింహారావు,ఖమ్మంపాటి ప్రకాశ్,జానపాటి బాబురావు,కటుకూరి నిర్మల,యం లాలు,నాగెష్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

## చిన్నపాటి గాయాలతో బయటపడిన ప్రయాణికులు



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 06(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం గ్రామం రహదారిలో ఆర్టీసీ బస్సు చెట్లపొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన ఆదివారం జరిగింది. చిన్నపాటి గాయాలతో ప్రయాణికులంతా ఈ ప్రమాదం నుంచి బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం గల కారణం ఎదురుగా ఒక్క లారీ అతివేగంగా రావడం వలన ఈ ప్రమాదం జరిగిందని ఆర్టీసీ బస్సు డ్రైవర్ వాసు తెలిపాడు. అదేవిధంగా ప్రయాణికులు డ్రైవర్ వాసు ని చాకచిక్కంగా బస్సులో పక్కనే ఉన్న పొదల్లోకి తీసుకెళ్లడం వల్ల మాకు ఎటువంటి ప్రమాదం జరగాలేదని ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు తెలిపారు.

# తెలంగాణ సాధనలో జయశంకర్ పాత్ర మరువలేనిది

## యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్



**కల్లూరు, ఆగస్టు 06( మనం న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ,ప్రముఖ ప్రజ్ఞాశాలి, విభిన్న భాషల్లో ప్రావీణ్యం కలిగిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తని యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆదివారం యర్రబోయినపల్లి పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఉద్యమం(1969) కంటే ముందు నాన్ ముల్కీ, సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. మలి ఉద్యమంలో కేసీఆర్ కు సలహాదారులుగా, మార్గదర్శి గా ఉండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించిన గొప్ప మేధావని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. అటువంటి మహనీయుని జయంతి వేడుకలను నిర్వహించడం గొప్ప వరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు.

# అంబేద్కర్ జాతీయ సేవా పురస్కారం అందుకున్న శాంతినగర్ నివాసి రామకృష్ణ



**కల్లూరు. ఆగస్టు 06 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలో . మహిళా సమైక్య భవనం నందు నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సు, మానవ హక్కులు, వినియోదారులు పరిరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టాలపై చేసిన అవగాహన సదస్సు లో సీనియర్ సివిల్ జడ్జ్ పి అరుణకుమారి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొడ్డపాటి దాసు ముఖ్యఅతిథిగా పాల్గొని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల అధ్యక్షులు సంగెపు రామకృష్ణ చేసిన సేవలను గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా పరిష్కారంతో సత్కరించి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైస్ ఫౌండేషన్ అధినేత బోడపాటి దాసు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది అయ్యప్ప అరుణాచల్, సత్తుపల్లి మండల గ్రామ దీపికలు ఖమ్మం జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు

## నామా ట్రస్ట్ ద్వారా ఆటో డ్రైవర్లకు కాకి చొక్కాలు పంపిణీ

**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 06(మనం న్యూస్):** అశ్వారావుపేటలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. 300 మంది ఆటో డ్రైవర్లకు నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా ఉచితంగా కాకి చొక్కాలు పంపిణీ చేశారు. సందర్భంగా ఆటో డ్రైవర్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ మండల నాయకులకు ఎమ్మెల్యే. ఎంపీ నామా నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎక్కువ లోడ్ వేయకుండా ప్రయాణికులను వారీ గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చాలని అతివేగంగా ఆటోలను నడపవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ కమిటి మెంబర్ బిర్రం.వేంకటేశ్వర రావు,అశ్వారావుపేట టౌన్ పార్టి ప్రెసిడెంట్ సత్యవరపు.సంపూర్ణ,జిల్లా అధికార పార్టీ ప్రతినిధి యుఎస్ ప్రకాష్, మండల నాయకులు మందపాటి మోహన్ రెడ్డి,చిప్పన పల్లి.బాజరయ్య, తాళం.సూరి తదితరులు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో పంట కాలవను బాగు చేయించిన సర్పంచ్

**ఎర్రుపాలెం, ఆగస్ట్6(మనం న్యూస్):** రైతన్నలు వరి నాట్లకు సంసిద్ధమవుతున్న సమయంలో చెత్తాచెదారంతో నిండి ఉన్న పంట కాలువను జెసిపి తో సర్పంచ్ గోసు రామారావు శుభ్రం చేయించారు. మండల పరిధిలోని అయ్యవారిగూడెం నుండి మామునూరు వరకు ఉన్న కట్టలేరు కాలువ చెత్తతో నిండిపోవడం వలన పంటలకు నిరంధించడంలో ఆటంకం కలుగుతోంది. దీంతో పంట పొలాలు మొత్తం ఎండిపోయి నెరల కొడుతున్నాయి .గ్రామ ప్రజలంతా సర్పంచ్ దగ్గరకు వచ్చి విన్నవించుకోగా తన సొంత ఖర్చులతో దాదాపు మూడు కిలోమీటర్ల మేర కట్టలేరు కాలవలో నిలిచిపోయిన చెత్తని జెసిబి సాయంతో గ్రామ సర్పంచ్ గోసు రామారావు తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లస్కర్ సులోమాను పాల్గొన్నారు.



## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**బూర్గంపహడ్, ఆగస్టు 6 (మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, రజక బజార్ లో ఇటీవల గోదావరి వరదలకు నిరాశ్రాయులైన 42 పేద కుటుంబాలకు లయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ పంచాయతీ సర్పంచ్ సిరిపురపు స్వప్న చేతుల మీదుగా ఒక్కొక్కరికి 700 రూపాయల విలువ గల రేషన్ సరుకులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లయన్స్ క్లబ్ డీప్యూటీ గవర్నర్, క్లబ్ సభ్యుల చేతుల మీదుగా కూడా బియ్యం, కిరాణా సరుకుల కిట్లు పంపిణి అందించటం జరిగింది. అదేవిధంగా శ్రీరామ అవదుత ఆశ్రమం లో అన్నదానానికి 25 కేజీ ల రైస్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, రంజాన్, పాండురంగ చార్యులు, రంగనాద ఆచార్యులు, రంజిత్, మరియు బీఎస్పీ నాయకులు కే వి రమణ, సెక్రటరీ. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆదివాసీ వ్యతిరేక విధానాల పై తిరగబడదాం : ఏఐటిఎఫ్

**ఇల్లందు ఆగస్టు 06 (మనం న్యూస్):** ఇల్లందు మండలం రొంపేడు గ్రామ పంచాయతీ పరిధిలోని మిట్టపల్లి బొడ్డుగూడెం రూంపేడు కొత్తగుప్ప గ్రామాలలో ఆదివారం ఏఐటిఎఫ్ సభ్యులు స్వర్ణపాక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్ ఆదివాసీలపై దాడులను ఖండిస్తూ,అడవి సంరక్షణ నియమాలను పార్లమెంటుకు ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ,పోడు భూముల రక్షణ, పట్టాలకై డిమాండ్ చేస్తూ ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవాన్ని ఆగస్టు 9న జరపాలని అఖిలభారత ట్రైబల్ ఏఐటిఎఫ్ సభ్యులు సువర్ణపాక నాగేశ్వరరావు ఆదివాసీలకు పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజనులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని విమర్శించారు. అడవిని, నేలను నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలను అడవి నుండి ఖాళీ చేయించి విలువైన ఖనిజాలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి పాలక ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని నిందించారు. దేశంలోని ఆదివాసి గిరిజనులంతా ఒకతాటిపై నిలిచి పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఇల్లందు మండలం మర్రిగూడెం, టేకులపల్లి మండలం బోడు, గుండాల,గూడూరు, పాల్వంచ సెంటర్లలో ఆగస్టు 9న ప్రదర్శన-సదస్సులను,ఆగస్టు 4 నుండి 9 వరకు ఆదివాసీ గ్రామాలలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్ణపాక రాంబాబు, పూసం కృష్ణ, వీరస్వామి,శివ,భద్రమ్మ, సువర్ణపాక రామారావు, మోకాళ్ళ వెంకటేశ్వర్లు, ఈసాల చంద్రయ్య, కల్తి రాంబాబు, కబ్బాకుల వెంకటేశ్వర్లు, జబ్బ నరసయ్య, లక్ష్మి, సూర్ణపాక అర్జున్ రావు, సూర్ణపాక రామ జగ్గయ్య, కిన్నెర రాజయ్య, ఎట్టి నాగేశ్వరరావు, సమ్మయ్య, బొర్ర నరసయ్య, ఎట్టి సమ్మయ్య, వేల్పు రామ్మూర్తి, ఈసం సీతమ్మ, బొర్ర విజయ, కల్తీ అశ్విని, మాడే రమ్యశ్రీ, ఈసం ఆదిలక్ష్మి, కిన్నెర తిరుపతమ్మ, స్వరూప,సుజాత తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందు జే.కే.5 ఉపరితల గనిలో పర్యటించిన సింగరేణి కార్పొరేట్ డైరెక్టర్

**ఇల్లందు ఆగస్టు 06 (మనం న్యూస్):** ఇల్లందు ఏరియా లోని జే.కే.5 ఉపరితలగనిలో సింగరేణి కార్పోరేట్ డైరెక్టర్ పి పి జి వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరే ట్ సేఫ్టీజియం. కే గురవయ్య ఆదివారం జెకె 5 ఉపరితల గనిలో పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు.రోజు వారి బొగ్గు ఉత్పత్తి ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్.జే.కే5ఓసి ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, అలాగే వర్షం కారణంగా బొగ్గు ఉత్పతి లో ఎలాంటి ఆటంకం రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలని అధికారులు రక్షణ పై దృష్టి పెట్టి ఉద్యోగులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరినారు,తదుపరి జి.యం. కార్యాలయంలో నూతన జే.కే.ఓ.సి పనులపై ఏరియా జీ.యం. ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతన ఓసి పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి పంజాల శ్రీనివాసులు, యస్వోటు జియం మల్లయ్య, ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కాలరీ మేనేజర్ పులి పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య,సర్వే అధికారి బాలాజీ నాయుడు,ఎస్టేట్ అధికారి మహేష్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఇల్లందు జే.కే.5 ఓ.సి నీ సందర్శించిన ఇల్లందు ఏరియా జి.యం.జాన్ ఆనంద్

ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆదివారం జీకే ఐ ఓ సి కార్మికులతో




పరిచయకార్యక్రమంనిర్వహించారు.,ఇందులో భాగంగా జే.కే.5ఓ.సి ఉత్పత్తి ఉత్పాదకత ఉద్యోగుల సంక్షేమం గురించి ఉద్యోగులకు తెలియజేశారు.ఇక్కడ పనిచేసే ఉద్యోగులు ఎంతో అనుభవము నైపుణ్యత కలిగిన ఉద్యోగులని ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నైనా వారు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తారని కొనియాడారు. ఉద్యోగులందరూ వారి కుటుంబ సభ్యులను మదిలో ఉంచుకొని రక్షణ సూత్రాలు పాటించి రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, అదేవిధంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పై అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి పంజాల శ్రీనివాసులు,ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కాలరీ మేనేజర్ పులి పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్,ఎస్టేట్ అధికారి మహేష్,డి.వై.పి.యం.పి.క్రిష్ణ,పర్సనల్ అధికారి సాయి స్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రంగనాధం,ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.....

## ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సేవలు మరువలేనివి

### – బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ

**ఇల్లందు, ఆగస్టు 06 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ మండల నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలవాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో నాడు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన నష్టాలను కష్టాలను వివరిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావాజాలాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సార్ రగిలించారని ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు స్మరించుకున్నారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు. అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశించినట్టుగానే స్వయం పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సబండవర్ణాల సంక్షేమానికి పాటుపడుతూ సకలజనుల అభ్యున్నతిని సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ శ్రీ జయశంకర్ సార్ కలను సాకారం చేస్తుందని ఇల్లందు పట్టణ ప్రధాన



కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ దాసం ప్రమోద్, చల్ల సముద్రం ఎంపీటీసీ పూనం లింగమ్మ, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఎస్ కే పాషా , మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఘాజీ, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు డేరంగుల పోశం, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ గిన్నారపు రాజేష్, ఇంద్ర నగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్, ప్రచార కార్యదర్శి రాచపల్లి శీను, ఇల్లందు పట్టణ నాయకులు తుంగపల్లి మహేష్, గండమల్ల రామకృష్ణ, డి కొండ శివ, సుధాకర్ పాల్గొన్నారు..



## ఫ్రెండ్ షిప్ డే సంబరాలు

**బూర్గంపహాడ్, ఆగస్టు 6 (మనం న్యూస్) :** ఫ్రెండ్స్ షిప్ డే సందర్భంగా స్నేహితులు అందరూ కలుసుకుని కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యం సతీష్, వి భాస్కర్, కే సతీష్, జే సాయిరామ్, జి సతీష్ కుమార్, చట్టు ఆంజనేయులు, ఎస్ భాను, సాయి పాల్గొన్నారు.

## దున్నపోతుకు వినతిపత్రం అందచేసిన పంచాయతీ కార్మికులు

**ఇల్లందు, ఆగస్టు 06 (మనం న్యూస్) :** ఇల్లందు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ దున్నపోతుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా కొ-కన్వీనర్ జటంగి వెంకన్న మాట్లాడుతూ కార్మికుల వేతనాలను పెంచి,పర్మినెంట్ చేయాలని, డిమాండ్లను పరిష్కరించి,సమ్మెను విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల జేఏసీ చైర్మన్ తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాండ్ర కిరణ్, కారంగుల కిరణ్, ఆర్కే, సుమలత, సాయి, మొగిలి, వంశీ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**బూర్గంపహాడ్, ఆగస్టు 6 (మనం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సారపాక బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ జనరల్ సెక్రటరీ తిరుపతి ఏసోబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి,పినపాక నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము.లక్ష్మీ చైతన్య రెడ్డి, సీనియర్ నాయకులు కరీ నాగేశ్వరరావు,బెజ్జంకి కనకాచారి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు,దార.నరసింహారావు దాసరి మోహన్,రాయల నరేంద్ర,గొడ్ల రాజు,చెలికాని శివ, ఆదూరి నాగరాజు, దేవల్ల గురవయ్య, వేముల పౌల్ పాల్గొన్నారు




## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**భద్రాచలం ,ఆగస్టు 6( మనం న్యూస్ ) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, భద్రాద్రి కొత్తగుడెం జిల్లా వారి ఆధ్వర్యంలో దుమ్ముగూడం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం పెద్ద కమలాపురం లో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇంటి వద్దనే వైద్య సేవలు అందించాలని ప్రత్యేకంగా వృద్ధులకు, మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ తెలంగాణ ప్రభుత్వ వయో వృద్ధులు, వికలాంగుల శాఖ వారి సహకారంతో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా వైద్యశాఖాధికారి. శిరీష నిర్ధేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డాక్టర్ ఎస్ ఎల్. కాంతారావు రెడ్ క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ తెలిపారు. ఈ శిబిరం లో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహిచగా అందులో 20 మందికి రక్త పరీక్షలు చేసినారు. వారికి కావల్సిన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో, వై. సూర్యనారాయణ,జి. రాజ రెడ్డి, డాక్టర్ పిన్నింటి. రాజశేఖర్, వై. బాను ప్రసాద్, సర్పంచి, ఏ. బాల రాజు, మాజీ ఎంపీపీ. జి. బాలయ్య, జిశరత్,కే.పుల్లయ్య, వి.కామేశ్వర రావు పి. దేశప్ప, బి.వెంకట రెడ్డి, ఎండిఓ ముత్యాల రావు. డా. నాగరాజు. డా. సందీప్, డా.పుల్లారెడ్డి, పంచాయితీ సెక్రటరీ వీరు నాయక్, . బాలాజీ,. అప్పిరెడ్డి .రవికుమార్, .బాబు మారుతీ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.




## ఆచార్య జయశంకర్ సార్ కు ఘన నివాళులు

**చర్ల, ఆగస్ట్ 6 (మనం న్యూస్ ) :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 89 జయంతి సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో చర్ల పార్టీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోయం రాజారావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని స్వరాష్ట సాధన కోసం నిరంతరం పరితపించి, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ , తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమల్ల వరప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, అంకాల శ్రీనివాసరావు, కొంబత్తిని రాము, తడికల బుల్లేబ్బాయి, మేడబత్తిని గోవర్ధన్,కనుకు వీరభద్రం, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి పంజా రాజు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు...

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 06 (మనం న్యూస్ ):** మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఎంపీపీ సున్నం లలిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో పాత్ర ఉందని, ఆయనని తెలంగాణ రాష్ట్ర జాతిపిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, డి టి శ్రీనివాస చారి, రాము, రాం ప్రసాద, గోపాల, శ్రీ వాణి, లక్ష్మి,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మణిపూర్ అల్లర్లపై ప్రధాని మౌనంలో అంతర్యమేంటో..?

### వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం చేయాలి
### పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**మణుగూరు, ఆగస్టు 6 (మనం న్యూస్) :** మణిపూర్‌లో మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, రాష్ట్ర అంతా అల్లర్లుపెరిగి ,విధ్వంసం జరుగుతా ఉంటే కేంద్రం వాటిని నిరోధించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని, అల్లర్లపై ప్రధాని నరేంద్ర మోడీ సమీక్ష చేయలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి కొందరు వీటిని ప్రేరేపిస్తున్నారని, ఇలాంటి వారి వలన మానవత్వం మంటగలుగుతుందని సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరారు. ఆదివారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కమటం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వాగులు, వంకలు, చెరువులు తెగి గోదావరి పెరిగి ఇళ్లు నీట మునిగి అనేకమంది నిరాశ్రయులయ్యారని వీరందరికీ తక్షణ సాయంగా నిధులు విడుదల చేసి అందరినీ ఆదుకోవాలన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని




వారు డిమాండ్ చేశారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం , రేసు ఎల్లయ్య,సలిగంటి శ్రీను,శ్రీనివాస్ రెడ్డి మున్నా లక్ష్మీకుమారి, శంకర్ ,నరేందర్, ఎండి సలీం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఏడాది పొడవునా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు

### – సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్ బలరామ్
### – సింగరేణి విద్యా సంస్థల్లో పర్యావరణ కెప్టెన్ల ఎంపిక
### – విద్యాసంస్థల్లో పర్యావరణంపై ప్రత్యేక సిలబస్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 6 (మనం ప్రతినిధి) :** సింగరేణి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం పై ప్రత్యేక సిలబస్ ను బోధించనున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్.బలరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏడాది పొడవున అనేక పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించడం కోసం, ప్రతి తరగతి నుంచి ఒక చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్ గా ఎంపిక చేస్తున్నామని, పాఠశాల లేదా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక చిన్నతనం నుంచే పర్యావరణపైన అభిమానం, చైతన్యం కలిగించడం కోసం ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇలా పర్యావరణ కెప్టెన్లను విద్యా సంస్థల్లో నియమించడం అత్యంత అరుదని, సింగరేణి కాలరీస్ పర్యావరణహిత చర్యల్లో భాగంగా పిల్లల్లో పర్యావరణ స్పృహను కల్పించడం.. తద్వారా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. సింగరేణి విద్యాసంస్థలవారు పర్యావరణ పై స్ఫూర్తి దాయకంగా వివరించేందుకు పర్యావరణ సంస్థలైన డబ్ల్యు డబ్ల్యు ఎఫ్, బర్డ్ వాచర్స్, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖల నుండి సమాచారాన్ని మరియు బోధనాంశాలను సేకరించి సిలబస్ను రూపొందిస్తున్నారని తెలిపారు. ప్రతివారం ఏదో ఒక పర్యావరణ హిత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిలో క్విజ్, వ్యాసరచన కార్యక్రమాలు, విద్యార్థులకు పర్యావరణ పర్యటనలు, పర్యావరణ సంబంధించిన ముఖ్య దినాలను విద్యాసంస్థల్లో ఉత్సవాలుగా నిర్వహించడం, విద్యాసంస్థలు ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.సింగరేణి సంస్థ ఇప్పటికే పర్యావరణహితంగా మైనింగ్ నిర్వహిస్తుందని, సింగరేణి వ్యాప్తంగా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటడంతో ఈ ప్రాంతం మొత్తం పచ్చదనంతో కళకళలాడుతోందన్నారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు కళాశాలలకు ఆదివారం నాడే సూచనలు జారీ చేశారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచుతూ తీర్మానం చేయాలి



**చర్ల, ఆగస్టు 6 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచి,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిసమ్మెను విరమింప చేసే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ,తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల నిరవదిక సమ్మెలో భాగంగా కార్మికుల సమ్మె నెల రోజులు దాటిపోయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడిన చందంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైన ప్రభుత్వం మొండివైఖరిని విడనాడి తక్షణమే కార్మికుల వేతనాలను పెంచి,పర్మినెంట్ చేయాలని,మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని,ఎనిమిది గంటలపని అమలు చేయాలని,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,కార్మి కుడు చనిపోతే కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రస్తావించినప్పటికీ పంచాయతీ కార్మికుల సమస్యలు ఇంకా పరిశీలనలో ఉందని చెప్పడం సిగ్గుచేటని సతీష్ విమర్శించారు. సమస్యలు పరిష్కరించే వరకు కార్మికులు ఐక్యంగా సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు దీనిలో భాగంగా కార్మికులు మేధావులు నిరుద్యోగులు పంచాయతీ కార్మికులకు అండగా ఉంటారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్మికులపై కత్తికట్టినట్టుగా వ్యవహరిస్తున్నాడని కార్మికులతో కాలు దువ్వినోడు చరిత్రలో లేరని అందరు కాల గర్భంలో కలిసిపోయారుఅంటూ మరో సారి గుర్తుచేసుకొని పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యాలని సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మేధావులు, కార్మికులు నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే డోర్నకల్ అభివృద్ధి

## – గుగులోత్ భీమా నాయక్



**మరిపెడ(చిన్నగూడూర్), ఆగస్టు 06(మనం న్యూస్):** ఐక్య పోరాటాలతోనే డోర్నకల్ అభివృద్ధి సాధ్యమని గుగులోతు భీమా నాయక్ అన్నారు. ఆదివారం లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చిన్నగూడూరు మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే ఏం చేయాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం గుగులోతు భీమా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష పార్టీలు, కుల, ప్రజా, విద్యార్థి సంఘాలు హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పీ ఎస్, సీపీఐ, సీపీఎం, –కాంగ్రెస్ ఎంఆర్ పీఎస్, ఎంఎస్పీ, మహిళ సంఘం నాయకులు మాట్లాడుతూ పీరయ్య, భీమా నాయక్, సుధాకర్ రెడ్డి, కమలాకర్, మోహన్, బీఎస్పీ పార్టీ అని డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో గత 30 సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధి చెందలేదని, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ అధికార పార్టీ వాళ్ళు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రతి మండలంలో అనేక సమస్యలు వున్నాయని తెలిపారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని తెలిపారు. పిల్లలను చదువుకు దూరం చేస్తూ గ్రంథాలయం బంద్ చేపించారన్నారు. దళిత బంధు నిజమైన దళితులకు ఇవ్వడంలో కూడా జాప్యం జరిగింది అన్నారు.. గ్రామాల అభివృద్ధి పై ప్రశ్నిస్తే గిరిజన యువకులను జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. ఐక్య పోరాటాలతో డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ సమావేశంలో కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు నూనావత్ భూపాల్ నాయక్, సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల రంగన్న గౌడ్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పీరయ్యా, సీపీఐ నాయకులు సుధాకర్ రెడ్డి, సీపీఎం నాయకులు గునిగంటి మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునీగంటి కమలాకర్, ఎల్ హెచ్ పీఎస్ నాయకులు విష్ణు, నాయక్, వినోద్ నాయక్, మంగి లాల్ నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు చాగంటి రమేష్, పోలేపక ప్రవీణ్, రజియా, ఉదయ్, శంకర్, నాల్లపు సుధాకర్, నిరుడు సామెల్, సోమన్న, చందు లాల్ పాల్గొన్నారు.

# గద్దర్ మృతితో విషాదచాయలు

## జిల్లాతో విడదీయరాని సంబంధం



**ఖమ్మం, ఆగష్టు 6(మనం బ్యూరో) :** ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విషాద చాయలు అలుముకున్నాయి. గద్దర్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విడదీయరాని సంబంధముంది. ఇటీవలనే ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రాహుల్‌గాంధీ బహిరంగ సభకు గద్దర్ హాజరయ్యారు. జిల్లాలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో గద్దర్ పాల్గొన్నారు. స్వరాష్ట్ర ఉద్యమం జరుగుతున్న సందర్భంగా పలుమార్లు గద్దర్ పాల్గొన్నారు. బ్యాంక్ ఉద్యోగి నుండి విప్లవ పార్టీ వైపు మళ్లిన గుమ్మడి విఠల్‌రావుకు గద్దర్ అనే పేరును మొదటి సూచించింది జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత క్రాంతికార్ కావడం గమనార్హం. వైఎస్ ప్రభుత్వం హయాంలో పోలవరం ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు ముంపు బాధితుల పక్షాన మూడు రోజుల పాటు యాత్ర చేసి తన ఆట, పాటల ద్వారా చైతన్యపరిచారు. అలా అనేక పాటల ద్వారా ప్రజల్ని జాగృతం చేసిన గద్దర్ గొంతు మూగబోవడంతో జిల్లాలో విషాదచాయలు అలుముకున్నాయి.



## ఘనంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**ఖమ్మం,ఆగస్ట్6(మనం న్యూస్) :**తెలంగాణ జాతి పిత ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతి వేడుకలు ఎస్సి ఎస్టీ బిసి మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ,తెలంగాణ తొలి దశ ,మలిదశ ఉద్యమంలో చాలా క్రియాశీలకంగా పనిచేశారన్నారు.సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైనది జయశంకర్ స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజానీకం మరో సామాజిక ఉద్యమం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ఇది మొదలు కావలసి ఉందన్నారు.సామాజిక తెలంగాణ సాధించినప్పుడు మాత్రమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ బచ్చల పద్మాచారి వల్లపు సోమరాజ్ షేక్ మస్తాన్ మాల మహానాడు జిల్లా నాయకుడు దాసరి శ్రీనివాస్ కామా ప్రభాకర్ గాయకుడు వెంకన్న ఐ నరసింహారావు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

## గద్దర్ మృతికి వద్దిరాజు రవి చంద్ర తీవ్ర దిగ్భ్రాంతి

**ఖమ్మం, ఆగష్టు 6(మనం బ్యూరో) :** ప్రముఖ కవి, ప్రజా గాయకులు గద్దర్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గద్దర్ గా పేరొందిన విఠల్ కవిగా, గాయకుడిగా ఆట,పాటలతో లక్షలాది మంది అభిమానాన్ని చూరగొన్నారని ,ప్రజలలో చైతన్యం పాదుగొల్పారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## గద్దర్ మరణంతో విప్లవ గొంతుక మూగపోయింది...

### సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం, ఆగష్టు 6(మనం న్యూస్):** జీవితకాలం ప్రజల పక్షాన ఆడి పాడిన గద్దర్ మరణంతో ప్రజాగొంతుక మూగపోయిందని ఛిఇజీ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్ తెలిపారు గద్దర్ మృతికి సీపీఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి నితెలిపారు . తెలంగాణ సాధన కోసం చేసిన అనేక ఆందోళన లలో గద్దర్ పాలు పంచుకున్నారని ఆయన తెలిపారు గద్దర్ మృతి విప్లవోద్యమాలకు తీరని లోటు అని ప్రసాద్ తెలిపారు



## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు

**తొర్రూర్, ఆగస్టు 6 (మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమంలో గ్రామ గ్రామాన ఉద్యమాన్ని ఉరూతలు ఊగించిన ప్రజా గాయకుడు మృతి తెలంగాణ ప్రజలకు కళా కారులకు ఉద్యమకారులకు తీరని లోటని జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ తొర్రూర్ జడ్పిటిసి జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ చెప్పారు పట్టణంలోని విశ్రాంతి భవనం ముందు ఉన్న అమరవీరుల స్థూపం వద్ద గద్దర్ చిత్రపటానికి ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మళ్లీ దశ తొలి దశ ఉద్యమాల్లో వేలాది పాటలు పాడి ఉద్యమాన్ని ఉద్యమించేలా జరిగిన దాంట్లో ముఖ్య నాయకుడని చెప్పారు నివాళులు తెలిపిన వారందరూ గద్దర్ పాటలను పాడి ఆయన స్మృతిలను గుర్తుకు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో బుధారపు శ్రీనివాస్, బాతుక బుచ్చి రామయ్య కళాకారులు కృపాకర్ రాజు కవి ఇమ్మడి రాంబాబు రాయిశెట్టి వెంకన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని అన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్



**మహబూబాబాద్, ఆగస్టు 6(మనం ప్రతినిధి):** ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అన్నారు. ఆదివారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్ లో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ....ప్రొఫెసర్ జయ శంకర్ 89 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని , తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త అని, ఉద్యమ స్ఫూర్తిని, సేవలను కీర్తించారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ సమావేశం లో ఏవో వెంకట రమణ, తాసిల్దార్ అనురాధ బాయి, అనురాధ, సుమతి తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ కి ఘన నివాళి

**ఖమ్మం, ఆగస్ట్ 6(ఖమ్మం న్యూస్) :** స్థానిక బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ కన్వీనర్లు మాట్లాడుతూ, 40 సంవత్సరాల సుదీర్ఘ ప్రజా ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు నిర్బంధాలను తూటాలను సైతం లెక్కచేయకుండా తన మాట పాట ఆటలతో అద్భుతమైనటువంటి చైతన్యాన్ని యావత్ ప్రజానికంలో ఒక చుక్కని వలె మరువలేని గాయకుడిగా నాయకునిగా గుర్తింపు పొందిన మహా నాయకుడు విప్లవ ధీరుడు ప్రజాకవి గాయకుడు డని గద్దర్ మరణం భారతదేశంలో అణగారిన వర్గాలకు తీరనిలోటని పేర్కొన్నారు .గద్దర్ స్ఫూర్తితో సామాజిక తెలంగాణ కోసం బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ ప్రజానీకం ఉద్యమించాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య కోకన్వీనర్స్ బాసాటి హనుమంతరావు బచ్చల పద్మా చారి షేక్ మస్తాన్ వల్లెపు సోమరాజ్ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టేముక్కల శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ గాయకులు వెంకన్న డాక్టర్ శ్రీనివాస్ ఎస్కే సైదా తదితరులు పాల్గొన్నారు

